



శ్రీ వై. వి. శర్మ

నాక బానిసగా జమకట్టాడు. ఆతని విజ్ఞానం, భాషా పరిజ్ఞానం, తను బానిసను కుంటూన్న భార్యను తిట్టడానికే ఉపయోగిస్తూంటాయి. కృష్ణరావు అలా తయారవటానికి సమాజమే కారణమని అతడప్పుడు చేస్తున్న సంభాషణలవల్ల వ్యక్తమవుతూంటుంది.

ఏదో ఎలాగో మోయలేని భారంతో యీడుస్తూంది యీ సంసారాన్ని లలిత. తనకున్న ఇద్దరి పిల్లల్నిచూసి సంతోషిస్తూంటుంది. వాళ్లు మాట్లాడే చిలిపి కబుర్లువింటూ కాలక్షేపం చేసుకుంటుంది. నలభై ఏళ్లు పైబడ్డాయి విసుగూ, విరామం లేకుండా పనిచేస్తూంటుంది. తను ఎంత చెప్పినా వినని మొగుడు - కానీ సంపాదన లేదు. తిని తిరుగుతూ సోమరిపోతయ్యాడు. లలిత సహనాన్ని, మంచితనాన్ని చులకనగా తీసుకున్నాడు. ఆమె

మధ్యాహ్నం భోజనాలయ్యాయి. ఆదివారం కావటంవల్ల ఆమె ఖాళీగాఉంది. తోచక ఏదో వారపత్రిక తిరగవేస్తోంది. కృష్ణరావు భార్యతో ''సమాజం సరైన త్రోవలోలేదు. సాంఘికాభ్యున్నతి కోసే వాడెవడసలు ? ... సంస్కర్త అనే పేరుతో ఓ పెద్ద మనిషి చేసేపనులన్నీ మంచివైనా, చెడువైనా యీ సంఘంలో జమకట్టబడటంలేదా ? సమాజంలోని సభ్యులంతా లేనికళ్లు ఎరువుతెచ్చుకుని చూస్తూంటారు కావును...'' అని యింకా

ఏదో అనబోతూ మధ్యలోఆగి, "అన్నట్టు మరిచిపోయా, ఈ విషయం తెలిసిందా నీకు? ... వాళ్ల స్వరాజ్యం, శేఖర్ ఎక్కడకో లేచిపోయారుట!" అని ముగించి ఏదో పనున్నవాడిలా బయటకు వెళ్లిపోయాడు. ఆ ఉదంతం లలిత నెంతో బాధపెట్టింది. నిద్రపోదామనుకున్నా లాభం లేకపోయింది. తనుగడిపిన మధుర జీవితం కళ్లకట్టజొచ్చింది. తన యిప్పటి జీవితానికీ, అప్పటి జీవితానికీ యెన్నో అంతస్థుల తేడాలున్నాయి.

ఇరవై రెండేళ్ల క్రితం లలితకు పద్దెనిమిదేళ్లవయస్సు. అప్పుడే క్రొత్తగా కాపురానికి వచ్చింది. భర్త శ్రీరామమూర్తి. కొద్దో గొప్పో ఉన్నవాళ్లల్లోనే లెక్క. అమాయకుడు; అనారోగ్యవంతుడు. ఆమె యౌవ్వనానికి తొలిప్రాంగణంలోఉంది - తనయౌవ్వనానికి సార్థక్యం యేర్పడుతుందా అని ఆమె భయపడుతూండేది. నూతన యౌవన సౌధంలో విహరించాలని ఆమె కోర్కె. ఆమెకేకాదు యే స్త్రీ అయినా అంతే. ఆ వయస్సే ఒక శోభ. చక్కగా అలంకరించుకునేది. రకరకాల దుస్తులు వేసుకునేది; ఆమె పొడుగాటి వాలుజడే, ఆమె అందానికొక పెద్ద అలంకారం. తన భర్తను సంతోషపెట్టడంకోసం యెంతైనా చేస్తుంది; చేసేది. కాని యీ అలంకారాలు, ఆభరణాలు దేనికోసం? తనను కుంటూన్న స్వర్గసౌఖ్యం ఎప్పుడు లభిస్తుంది ఆదరంగా, ఉదారంగా మాట్లాడుతాడు కాని సామాన్యంగా యౌవ్వనంలోఉన్న స్త్రీవిషయవాంఛ తెలియని పురుష డుంటాడా? — అదే ఆమె అనుమానం ఆ అనుమానంతోనే కృశించిపోతూండేది ఆ అనుమానమే ఆమెలో అసహనాన్ని పెంపొందింపచేసింది.

"నాహృదయవీణపై అనురాగతంత్రు లాలాపించావే..." అన్నభావగేయాన్ని పాడ్తోంది ఒక పురుషస్వరం. స్పష్టంగా వినిపిస్తూంది; ఎంత చక్కనిభావం? గొంతులో ఏదో తెలియని మాధుర ముంది. చివరవరకూ వింది ఆ గేయాన్ని లలిత. ఇంటిప్రక్కనున్న కృష్ణరా పాడ్తున్నాడని ఆమెకు తెలుసు. గొంతులో గొంతుకలిపి యుగళ గీతంపా ఎంత చక్కగా ఉంటుంది! — ఇదీ ఆమె ఆలోచన. కృష్ణరావు సంస్కారవంతు చదువుకున్నవాడే; బి. ఎ. ప్యాసయ్యాడ పైస్థాయినందుకున్న మధ్యమ తరగ (Upper Middle Class) చెందిన కుటుం వారిది. చక్కని సంస్కృతి అలవర కున్నవాళ్లు వారింట్లో వారంతా. అధు తన సంప్రదాయాలు; - కాని తన భర్త అత్తగారూ ... పూర్వాచార సంపన్నుల సంస్కారం అంటని మూర్ఖులు; "సంస్కా

సంపన్నులతో సహచర్యం చేస్తే మంచిది''- నిర్ధారించుకుంది లలిత.

అనుకున్నంతా జరిగింది. కృష్ణరావు లలిత మధ్య ప్రేమకలాపాలు బహిరంగ స్థాయివరకూ వచ్చేసాయి. కాని వాళ్లు చేస్తున్నపనిని



చూసి సంఘం సహించదు. సంఘానికి కొన్ని కట్టుబాట్లున్నాయి; కొన్ని ఆచారాలున్నాయి. అనాదినుండీ వస్తూన్న ఆచారాలని అదిగమించాలంటే ఎంతోకష్టమైనపని. ఒక రోజున కృష్ణరావు అననే అనేశాడు. ''లలితా! యిలా ఎన్నాళ్ళని దోబూచిలాడ్తాం? ఎప్పటికయినా ఈ విషయం బహిరంగం కావల్సిందే. నేనింకా అవివాహితుడనే. అందునిక నువ్వునాతో బయలుదేరి రా. ఎక్కడైనా వెళ్లిపోదాం. ఈ సంఘాన్ని ఎదిరించగల ధైర్యం, ధనం నా దగ్గిర ఉన్నాయి. నువ్వేం భయపడకు. ఈ సంఘం డబ్బున్నవాడే వైచ్చుపనిచేసినా యేమీ అనలేదు. కాని అదే యేసామాన్యుడో చేస్తే వెలివెయ్యడానికి సాహసిస్తుంది.'' అతని ఉపన్యాసం అంతా సావధానంగావింది; భయపడింది. తన జీవితం ఏవిధంగా సాగుతుందో అని సందేహించింది తను; రెండు సిద్ధాంతాలమధ్య

ఆమె పోరాడాల్సివచ్చింది ; ఒకటి:— లక్షలిచ్చినా కొనలేని వంశప్రతిష్ట ; గౌరవం ; రెండు-వాంఛ తీరని యౌవ్వనం. ఎలాగవుతేయేం తెగించింది ; ఎందుచేత చేసింది తనలా ? ఎంత ధైర్యం చేసింది ? అప్పటి తనకున్న కామోద్రేకం, తన యౌవ్వనంలోని మిసమిసలు — అవే, అవేగా తనని ఉద్రేకపరచాయి అతనితో లేచిపోయేందుకు .. అబ్బ! ఆ విషయాలన్నీ తలుచుకుంటూంటే ఎంతో బాధ తనకి ; తలచుకునేందుకే సావకాశంలేదు. అలా మారిపోయింది తన జీవితం.

, జీవితం ఒక చదరంగం ఆటవంటిది. ప్రధానపాత్రమైన రాజుని కట్టేస్తే ఆట అంతా కట్టినట్లే ; యెదురెత్తు వేసేందుకు గూడా వీలుండదు. అందాలకు, ఆనందాలకు, ఆలయం ఆ మెరీనాబీచ్. వచ్చిన క్రొత్తలో కృష్ణరావు తనూ టాక్సీలో జల్సాగా తిరిగిన రోజులలోని మధురత చచ్చినా మరపురాదు. కొత్త కొత్త చీరలు, రవికలు తను ఏంకోరితే అది లభించేది. "నువ్వు ఫలానారంగు చీర కట్టు, - ఊర్వశిలా మెరసిపోతావ్" అని పొగిడేవాడు ; ఇద్దరూ ఆనందడోలికల్లో ఊగులాడారు. రాత్రి తొమ్మిది, పది ... ఒక్కొక్కప్పుడు పన్నెండుగంటలవరకూ ఆ నిండు వెన్నెట్లో అలానే కూర్చుండి పోయేవారు ... కాని యిప్పుడో! ... ఎంత తేడా-వయస్సులో, మానవుల మనస్తత్వాలలో, కాలంల్లో ... ముఖ్యంగా కృష్ణారావులో.

అలా ఒక దశాబ్దం గడిచింది. పది సంవత్సరాలు పదినిముసాల్లా గడిచి పోయాయి. ఒక్క విషయం. తనవద్ద ధనం, ఆ నిండు యౌవ్వనం ఉన్నన్నాళ్లూ ఎప్పుడైనా గంటలు లెక్కపెట్టిందా ? ఎవరిమాటైనా సలహా ఐనా వినిపించుకుందా? తన యౌవ్వన సామ్రాజ్యానికి తాను చక్రవర్తిని. కృష్ణరావు దాని కధిపతి. అప్పుడప్పుడు తన్ను మూర్జహాను లా పోల్చుకునేది. ఒక రోజున కృష్ణరావు అన్నాడు. "లలితా నా దగ్గరున్న ధనం, నీదగ్గరున్న యౌవ్వనం రెండూ అయిపోయాయి. ఇప్పుడు మనం వీధిలోని ఆ బిచ్చగాళ్లతో సమానం." "అయితే ఏదైనా ఉద్యోగం చెయ్యండి" అని బ్రతిమాలింది. "నేనింతవరకూ కష్టాని కలవాటుపడలేదు ; పడదలచుకోలేదు. నా జీవితాన్ని గురించి నాకు బెంగ లేనేలేదు. నేను చేసినదంతా ఒక్క దోషమే .. ఆ దోషమంతా ఆ యిద్దరు పిల్లలే" అని అర్థంలేని మాటలు మాట్లాడాడు.

తను హాస్పిటలులో నర్సుగాజేరి పది సంవత్సరాలయింది. ఆయనకు సిగరెట్లు దగ్గిరనుంచీ తనే పట్టుకొచ్చి యివ్వాలి ;

చిరాకువస్తే తిడతాడు; కొడతాడు; జీవిత నాటక రంగంలో తానిప్పుడొక దాసీ మాత్రమే. ఓపిక లేకపోయినా ఓపిక తెచ్చుకోవాలి. తప్పదు. తన జీవితాంతం వరకూ అనుభవించక తప్పదు. జీవం నశించిన యంత్రంల్లా తయారయింది. దీన్నే కాబోలు "ఈతిబాధలు" అని పేరు పెట్టారు ఋషులు. ఇదొక అగ్ని గుండం. ఈ గుండంలో తనలా శలభాల వలె ఎంతమంది హతమవుతున్నారో!

"అమ్మా అన్నం పెట్టవే" అన్నాడు చిన్న కుర్రాడు నవ్వుతూ; అప్పుడు తను మళ్ళీ ఆ ఊహా ప్రపంచంలోనుంచి యీ నిజ ప్రపంచంలోకి వస్తూంటుంది. కళ్ళ వెంబడ కారే నీళ్ళను పసిపిల్లలు చూడకుండా పమిటతో ప్రక్కకు ఒత్తుకునేది. ఇప్పటికీ ఆయన పాడ్తూనే ఉంటారు. "నా హృదయవీణపై అనురాగతంత్రు లాలాపించానే" అన్న భావగేయాన్ని తను లేని చిరునవ్వు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తుంది.

